నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 13 ఆగస్టు 2025 - పేజీలు 8








## సింగిల్ యూస్ ప్లాస్టిక్

# ప్లాస్టిక్ రహిత రాజధానిగా అమరావతి..

- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు
- రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం
- సాంస్కృతిక, విద్య, సామాజిక రంగాల్లో గుంటూరుకు ప్రత్యేక స్థానం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పరిశుభ్రతతో, పచ్చదనంతో, పర్యావరణహిత, సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుటకు రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. మంగళవారం శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో జరిగిన వార్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రాజెక్టులో భాగంగా ఆంధ్రప్రదేశ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ అండ్ అమరావతి

మిగతా 3లో..

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సజావుగా నిర్వహించాలి

### అధికారులను ఆదేశించిన జెసి భార్గవ తేజ




**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ జరుగుతాయని, రాష్ట్ర మానవవనరులు అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం , ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్, ఆర్ టి జి శాఖల మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ లో గ్రౌండ్ ప్రిపరేషన్, డెకరేషన్, మార్చ్ ఫాస్ట్, బందోబస్తుకు చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి సీట్ ఎరెంజ్మెంట్ అతిధుల ఆహ్వానం కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు విద్యా శాఖ, సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వాంతంత్ర్య దినోత్సవం సందేశానికి జిల్లాలో జరిగిన

మిగతా 3లో..

## బాల్యాన్ని 'నులి'పేస్తుంది..

- బ్రాహ్మణపల్లి జడ్పీ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్
- విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించిన కలెక్టర్ అరుణ్ బాబు





**నేటి దినపత్రిక సూర్య, గుంటూరు/ పల్నాడు బ్యూరో :** పిల్లలు బడికి వెళ్లడానికి రెడీ అయినా క్షణంలోనే కడుపు నొప్పి అంటూ విల్లవిల్లాడుతారు. కొందరు బడి తప్పించుకోవడానికి అనుకుంటారు.. మరి కొందరు అకస్మాత్తుగా వచ్చిన నొప్పిని చూసి గాభరా పడుతారు. ఇది నులిపురుగుల నొప్పి కూడా అవుతుంది. పిల్లల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండే తల్లిదండ్రులను ఇబ్బందికి గురిచేసే నులిపురుగులు తయారుకావడం ప్రధానంగా శుభ్రత పాటించక పోవడమే. నులి పురుగులతో ఒక్కొక్కసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే సమస్యగా ఉంటాయి. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు.. ఇలా పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రతి జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

**నులి పురుగులతో పిల్లల్లో రక్తహీనత..** పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే తల్లిదండ్రులకు సంతోషం. ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తతతో ఉండాలి. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత,

మిగతా 3లో..

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్సై అల్లు రెడ్డి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పాడిబండ్ల గ్రామంలో ఆర్ సి ఎం పాఠశాల నందు మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అల్లురెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత చైతన్యం కావాలని ఆయన కోరారు. చెడు అలవాటులకు లోనై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలల్లో ర్యాగింగ్ భూతాన్ని తరిమివేయాలని హెచ్చరించారు. మైనర్లు మోటార్ వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్థానిక నాజర్ పేటలోని ప్రభుత్వ బాలురవసతి గృహములో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, బోదకాలు,వంటి వ్యాధులువస్తాయని , అందువల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా ఇంటి పరిసరాలలో వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారి జెట్టి మరియదాస్, ఏఎన్ఎం దాసి జయంతి, మలేరియ హెల్త్ అసిస్టెంట్స్ దీపాల శ్రీనివాసరావు, ఆలా వేణుగోపాలరావు, ఆశ కార్యకర్త షేక్ సంధ్య, వసతిగృహ సిబ్బంది జి. పరంజ్యోతి, యు. ఝాన్సీరాణి, కె శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**నరసరావు పేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి విచారించారు. రోగులకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని ఆయన ఆసుపత్రి సిబ్బందితో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హాస్పటల్ సూపరింటెండెంట్ సురేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఘనంగా విక్రమ్ సారాభాయి జయంతి వారోత్సవాలు





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** విక్రమ్ సారాభాయి 106వ, జయంతి వారోత్సవాల భాగంగా చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉపగ్రహ సమూహాలు,వాటి ఉపయోగాలు అంశంపై ఒక ప్రత్యేక జూమ్ సెషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధినేత వ్యవస్థాపకుడు శాంత మూర్తి నిర్వహించగా, ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త, ఇస్రో యొక్క విశిష్ట శాస్త్రవేత్త మాజీ అసోసియేట్ డైరెక్టర్ ఎస్ హెచ్ ఏ ఆర్ డా. శేషగిరి రావు కార్యక్రమాన్ని హోస్ట్ చేశారు. ఈ సెషన్‌లో ఉపగ్రహాల సమూహాలు అంటే ఏమిటి, అవి ఎలా పనిచేస్తాయో స్పష్టంగా వివరించారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన స్టార్లింక్ (స్పేసక్స)లిలి, వన్‌వెబ్ ప్రాజెక్ట్ కూపర్ వంటి ఉపగ్రహ సమూహాలను ఉదాహరణలుగా పేర్కొన్నారు. ప్రధానాంశాలలో గ్లోబల్ ఉపగ్రహ ప్రయోజనాలు కమ్యూనికేషన్, నావిగేషన్ వాతావరణ సూచనలు, భూ పరిశీలన, విపత్తుల నిర్వహణ మొదలైన వాటిని వివరించారు. ప్రతి సంవత్సరం ఉపగ్రహ ప్రయోగాలు – 2024లో ప్రపంచవ్యాప్తంగా 2500కి పైగా ఉపగ్రహాలు ప్రయోగించబడ్డాయని, ఇందులో పెద్ద భాగం సర్వీస్, కమర్షియల్ ప్రయోజనాల కోసమని తెలిపారు . ప్రపంచంలోని ఉపగ్రహ వాహక రాకెట్లు భారతదేశం – పిఎస్ఎల్ వి, జి ఎస్ ఎల్ వి, ఎల్ వి ఎం 3 అమెరికా –ఫాల్కన్ 9, ఫాల్కన్ హెవీ చైనా లాంగ్ మార్చ్ సిరీస్ రష్యా సోయుజ్ యూరప్ అరినే 5, వేగా ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న దేశాలు సంస్థలు నాసా, ఇస్రో, కన్సా (చైనా), రోస్కోస్మోస్ (రష్యా) వంటి సంస్థలతో పాటు స్పేస్సె, బ్లూ,ఒరిజినల్, రాకెట్ ల్యాబ్, ఏరియానేస్పేస్ వంటి ప్రైవేట్ సంస్థల పాత్రను వివరించారు. ఇస్రో ప్రయోగ వాహనాల అభివృద్ధి ఆర్యభట నుండి చంద్రయాన్, మార్స్ మిషన్ వరకూ అభివృద్ధిని తెలియజేశారు. గగనయాన్ మిషనన్ ప్రస్తావనతో భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. ఉపగ్రహ కక్ష్య స్థాయులు లియోన్ భూమి పరిశీలన, కమ్యూనికేషన్ మియో నావిగేషన్ జియో టెలికమ్యూనికేషన్, వాతావరణ సూచన ససో భూమి చిత్రీకర ఉపగ్రహ పరిమాణాలు, బరువులు నానోశాట్లైట్‌లు, క్యూబ్ శాట్లైట్‌లు కిలోలలోపు స్మాల్ శాట్లైట్‌లు 500 కిలోల లోపు హెవీ శాట్లైట్‌లు కొన్నిటన్నుల బరువుతో, ఉదాహరణకు ఇన్సట్, జీసెట్. ఈ జూమ్ సెషన్ ద్వారా భారత అంతరిక్ష పరిశోధనకు పునాది వేసిన డా. విక్రమ్ సారాభాయి జ్ఞాపకాలను స్మరించుకుంటూ, యువతలో శాస్త్రీయ అవగాహనను పెంపొందించే దిశగా మరో మంచి అడుగు వేసిందన్నారు . చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా అలాంటి శాస్త్రీయ కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రేరేపిస్తూ తన పాత్రను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం చివర్లో ప్రశ్నోత్తర సెషన్ జరిగింది, ఇందులో విద్యార్థులు డా. శేషగిరి రావుని వివిధ శాస్త్రీయ విషయాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.

# ఘనంగా బాలబాట బాల ఉపాధ్యాయుల విజయోత్సవం

**– నిశ్వార్థ సేవ అభివృద్ధి సాధిస్తుంది : వెడ్స్ డైరెక్టర్ డా. యం. స్వర్ణలతా దేవి**




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** ఏ స్వార్థము లేకుండా పేద ప్రజల విద్యా ఆర్థిక సామాజిక అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన ఏ వ్యక్తి అయినా ఏ సంస్థ అయినా అభివృద్ధిని సాధిస్తుందని వెడ్స్ డైరెక్టర్ డా. యం. స్వర్ణలతా దేవి అన్నారు. గుంటూరు సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో కార్డ్స్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బాలబాటల అభివృద్ధి కార్యకర్తల కు ఉత్తమ బాల ఉపాధ్యాయ ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. డాక్టర్ స్వర్ణ లతా దేవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కార్డ్స్ సంస్థ అధినేత డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు పేదరికంలో నిరక్షరాస్యతతోమగ్గిపోతున్న దళిత, పేద వర్గాలు సమాజంలో అభివృద్ధి సాధించాలి అని ఆలోచనతో అది బాలలతోనే సాధ్యమని భావించి, వారి ఆలోచనకు బాలబాట అని నామకరణం చేసి, సామాజిక అభివృద్ధికి బాలలు సాధనాలు అనే నినాదంతో, నాలుగు మాటల గల బాలబాటలో నాలుగు అంశాలతో కూడిన విద్యను అందించేందుకు తెలుగు రాష్ట్రాలలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా బాల బాటలు 2000 సంవత్సరంలోనే ఏర్పాటు చేశారని, ఆ బాల బాట ద్వారా పేద వారి పిల్లలకు ఉచిత విద్య అందించి, గురుకుల, నవోదయ,మోడల్ కస్తూరిబా గాంధీ, పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తూ వారి భవిష్యత్తుకు చేర్పిస్తూ వారి భవిష్యత్తుకు మార్గం వేసేలా అభివృద్ధి కార్యకర్తలు పనిచేస్తున్నారని, జాతీయ స్థాయిలో కార్డ్స్ సంస్థ 6420 బాల బాటలు స్థాపించి, 1,92,600 మందికి ఉచిత విద్యనుదళిత పేద వర్గాలకు అందించడం అభినందనీయమనిడా. స్వర్ణలత దేవి అన్నారు. కార్డ్స్ సంస్థ డైరెక్టర్ కె. మేరీ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలబాటలలో ఉత్తమ శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలలో జాతీయ స్థాయిలో 20వేల తొమ్మిది వందల 86 సీట్లు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, కస్తూరిబాయి, నవోదయ, ఏపీ రెసిడెన్షియల్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో సీట్లు సాధించారని ఆమె అన్నారు. అనంతరం బాలబాట ఉత్తమ బాల ఉపాధ్యాయులకు డా. యం, స్వర్ణ లతా దేవి, కార్డ్స్ డైరెక్టర్. కె. మేరీ, కార్డ్స్ జాయింట్ డైరెక్టర్ కె. పుష్పలత, డెప్యూటీ డైరెక్టర్స్ తాళ్లూరి. అమర్ నాథ్, శ్రీనివాస్, సుబ్బా రావు, నాగేశ్వరరావు, సువర్ణ రాజు, అనిత, బేబి పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్డ్స్ సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నియోజకవర్గం వ్యాప్తంగా సీఎం సహాయ నిధి ద్వారా 19 మంది లబ్ధిదారులకు ?14,80,000/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు అందజేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన చెక్కులను తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు..



## రెండు గంటల్లో మిస్సింగ్ కేసును ఛేదించిన సత్తెనపల్లి పోలీసులు

**– పోలీసులను అభినందించిన డి.ఎస్.పి**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో డిఎస్పి మేదరమెట్ల హనుమంతురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగన్న కుంట ప్రాంతానికి చెందిన మూడేళ్ల పాప కనిపించకుండా పోయిందని, తల్లిదండ్రులు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు రెండు గంటల వ్యవధిలోని పాప ఆచూకీ కనిపెట్టారు. అనంతరం తల్లిదండ్రులకు అందజేశారు. పిల్ల ఆచూకీ తెలుసుకోవటానికి డ్రోన్ కెమెరాలను ఉపయోగించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపిల్లలను ఎత్తుకు వెళ్లి బిక్షాటనకు, అలానే అమ్ముకుంటున్నారని తెలిపారు. గతంలో వైజాగ్ నుంచి ఒక పాపను తీసుకెళ్లిన విషయం గురించి గుర్తు చేశారు. పిల్లల విషయాలు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. మిస్సింగ్ కేసులు ఛేదించిన సత్తెనపల్లి పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు ఎస్సై పవన్ కుమార్ ఇతర పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాజధానిగా అమరావతి







**మొదటిపేజీ తరువాయి**

ప్లాస్టిక్ ఫ్రీ సిటీ క్యాంపెన్ ప్రారంభోత్సవంలో గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, రాష్ట్ర గవర్నర్ ఎక్స్ ఆఫీషియో సెక్రటరీ డా. ఎం హరి జవహర్ లాల్, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ మరియు అమరావతి ప్లాస్టిక్ ఫ్రీ సిటీ క్యాంపెన్ ను రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించి, విద్యార్థులకు క్లాత్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు ఆచార్య నాగర్జున బోధనలు వినిపించిన ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడ అనేక మంది అనేక సాహితీ వేత్తలు, కళాకారులు, స్వాతంత్ర్య సమరయోధులు జన్మించారన్నారు. గుంటూరు జిల్లా సాంస్కృతిక, విద్యా , సామాజిక రంగాలలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని, ప్రసిద్ధ విద్యా కేంద్రాలతో పాటు ప్రజలకు శక్తివంతమైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అందువలనే 'ఆంధ్రప్రదేశ్ క్లైమేట్ యాక్షన్ ప్లాన్ మరియు అమరావతి ప్లాస్టిక్ ఫ్రీ సిటీ క్యాంపెయిన్' ప్రారంభోత్సవానికి గుంటూరు నగరాన్ని లాంచ్ ప్యాండ్ గా ఎంచుకున్నారన్నారు. ఈరోజు ఇక్కడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రారంభించిన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో విజయవంతంగా అమలు జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తు తరాలకు పర్యావరణాన్ని రక్షించటానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలించటానికి ప్రజల్లో అవగాహన కల్పించటంలో యువత కీలక పాత్ర పోషించాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజల్లో అప్రమత్తత కల్పించటమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వలన భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతినటయే కాక ప్రజలు ఆరోగ్యం క్షీణిస్తున్నదని తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భారతదేశంలోనే మొట్టమొదటిసారి ప్లాస్టిక్ నివారణ ఉద్యమం గుంటూరులో ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సభ్యులందరికీ, యువ వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రజల దైనందిన జీవితంలో ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన ఉన్న సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్లాస్టిక్ ను నిర్మూలించటం పరిశుభ్రతకు సంబంధించిన విషయమే కాదని, బాధ్యతాయుతమైన సంస్కృతిని సృష్టించే అంశం అన్నారు. కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం, ప్రపంచంలో తలసరి ప్లాస్టిక్ వినియోగం సగటున 28 కిలోలు ఉండగా, భారతదేశంలో తలసరి ప్లాస్టిక్ వినియోగం 11 కిలోలు ఉందని, భారతదేశంలో ఏటా 3.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేయడం వల్ల వివిధ రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులలో ఉండే సంకలనాలు, రంగులు, స్టెబిలైజర్లు మరియు ఫిల్లర్లు లీచ్ కావడం వల్ల నేల మరియు భూగర్భ జల నాణ్యత క్షీణిస్తుందన్నారు. అందువలన కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (సవరణ) నియమాలు, 2021 ప్రకారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేదించిందన్నారు. అమరావతిని ప్లాస్టిక్ రహిత రాజధానిగా మార్చడమే దీర్ఘకాలిక లక్ష్యం అని, అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను సూచిస్తుందని, పరిపాలనా మరియు సాంస్కృతిక కేంద్ర బిందువుగా, ఇది పర్యావరణ అనుకూల అభివృద్ధికి జాతీయ ఉదాహరణగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన, స్థిరమైన ప్లాస్టిక్ రహిత అమరావతి సాధించడమే కాదు, అది చాలా అవసరం అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలించే ఈ ప్రచారంలో విద్యార్థుల నుండి ప్రారంభించి, గృహాలు, మార్కెట్లు మరియు ప్రజా సంస్థల వరకు ప్రజల భాగస్వామ్యంపై నిర్మించబడుతుందని, ఇది సంస్థలు, స్వచ్ఛంద సేవకులు మరియు పౌర సమాజాన్ని ఒకే ఉమ్మడి ప్రయోజనం కిందకు తీసుకువస్తుందన్నారు. ఈ ప్రచారాన్ని విజయవంతం చేయడానికి అంకితభావం తో ప్రణాళికతో పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, భాగస్వామ్య సంస్థలు మరియు విద్యా సంస్థలను అభినందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 52 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి ఐదు వేల మంది విద్యార్థులు మొదటి దశలో 50,000 గృహాలను దత్తత తీసుకొని ప్రతి ఒక్కరూ నెలలో ప్రతి మూడవ శనివారం వారు దత్తత తీసుకున్న పది గృహాలను సందర్శించి, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించరాదని, ఘన వ్యర్థాల వేరు చేసే విధానం, పారవేయటం మరియు చెట్ల పెంపకంపై వారికి అవగాహన కల్పిస్తారన్నారు. లక్ష మంది యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ 10 లక్షల కుటుంబాలను కలిసి పర్యావరణం పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ నివారణ కొరకు తీసుకోవలసినటువంటి చర్యలను వివరించి, మొక్కలు నాటి చెట్లుగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతమైన గుంటూరు నగరం నందు రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు నాయకత్వంలో పైలెట్ ప్రాజెక్టుగా గుంటూరును ఎన్నుకున్నట్లు గవర్నర్ తెలిపారు. గుంటూరు నగరంలో 50 వేల మంది జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థుల ద్వారా వారి కుటుంబ సభ్యులను ప్రేరేపించి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణకు రెడ్ క్రాస్ కృషి చేస్తున్నదని తెలిపారు. రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమని, ఈ సేవా కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. అన్ని యూనివర్సిటీల యొక్క వైస్ ఛాన్స్ లర్స్ రెడ్ క్రాస్ క్లైమేట్ యాక్షన్ టీమ్స్ ని ఏర్పాటు చేసి నెలలో ప్రతి మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలను తయారు చేయాలని ఆయన తెలిపారు. వార్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రాజెక్టు విజయవంతం అవటానికి పూర్తి మద్దతును అందిస్తామన్నారు. తొలుత రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ బ్రాంచ్ చైర్మన్ వై డీ రామారావు, జనరల్ సెక్రటరీ మరియు సీఈఓ ఏ కే పరీదా, కోశాధికారి పీ రామచంద్రరాజు, గుంటూరు జిల్లా బ్రాంచీ చైర్మన్ వడ్లమాని రవి , రెడ్ క్రాస్ సొసైటి వాలంటీర్లు , విద్యార్థులు పాల్గొన్నారు.







## ఆశా వర్కర్లకు వరాలు ప్రకటించిన ప్రభుత్వం

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మంగళవారం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ప్రకటించారు మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు (6 నెలలు) పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు ఇస్తారు. వయోపరిమితి కూడా పెంచారు. ఆశా వర్కర్ గా పనిచేయడానికి గరిష్ఠ వయసు 62 సంవత్సరాలు గా నిర్ణయించారు. గ్రాట్యుటీ (సేవా విరమణ చెల్లింపు) కూడా ప్రకటించారు. సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనం 50% అంటే 5,000 చెల్లిస్తారు. గరిష్ఠంగా మొత్తంరూ.1,50 లక్షల వరకు ఇస్తారు. ఇది రిటైర్మెంట్ తరువాత ఆర్థిక భద్రత అందించడమే లక్ష్యం. అని ప్రభుత్వం ప్రకటించింది.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సజావుగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు. వివిధ శాఖలలో గత సంవత్సర కాలంగా అమలు జరిగిన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ వద్ద ప్రజలు కొనుగోలు చేయడానికి సరిపడ ఉత్పత్తులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం వున్నందున గ్రౌండ్ నందు వాహనాలకు , ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చిప్స్ , కంకర పోసి తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14 వ తేదీ మధ్యాహ్నం గట్టిపాడు రైల్వే గేట్ నుండి 9 అడుగుల వెడల్పు , పది కిలో మీటర్ల పొడవు జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టడం జరుగుతుందని , ఈ ర్యాలీ లో అందరు పాల్గొనాలని కోరుతున్నానన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సజావుగా కొనసాగేలా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాల న్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ఆర్ డి ఓ కే. శ్రీనివాస రావు , ఎఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు , జెడ్పీ సీఈఓ జ్యోతిబసు , సిపిఓ శేషశ్రీ , పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మీ , జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాబాయి , డీడీ ఉద్యాన శాఖ రవీంద్ర తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాల్యాన్ని 'నులి'పేస్తుంది..

**మొదటిపేజీ తరువాయి**

శారీరక, మానసిక అభివృద్ధిపై ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతోంది. ఆరోగ్య సమాజం కోసం ఎన్ని చర్యలు చేపట్టినా ఇంకా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా సంవత్సరం పిల్లవాడి నుంచి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులి పురుగులు, కొంకి పురుగులు, కొరడా పురుగులు, బద్దె పరుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు ఇలా మన పొట్టలో చేరి అనేక రోగాలకు కారణమవుతుంటాయి. వీటి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

**వయస్సును బట్టి మాత్ర..** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పంపిణీ చేసే అల్బెండజోల్ మాత్రలను వయస్సును బట్టి వేసుకోవాల్సి ఉంటుంది. ఒకటి, రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, 2-3 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలి. ఆపైబడిన వారికి 400 ఎంజీ అల్బెండజోల్ మాత్రను చప్పరించి లేదా నమిలి వేయించాలి.

**పొట్టలో దర్జాగా పురుగులు..** అపరిశుభ్రతతో అనేక పురుగులు పిల్లల పొట్టలోకి చేరిపోతాయి. పిల్లలు తినే ఆహారం లోపల దర్జాగా తింటూ ఉంటాయి. ఈ పురుగులు పొట్టలోకి ఎలా వస్తాయంటే అపరిశుభ్రతతో నులిపరుగులు, ఇతర పురుగులు మన పొట్టల్లో వృద్ధి చెందుతాయి. పిల్లలు మట్టిలో ఆడుకొని వచ్చి ఆదే చేతితో తినుబండారం తినడం జరుగుతుంది. పిల్లలే కాదు పెద్దవాళ్లు కూడా కనిపిస్తుంటారు. మహిళలు బియ్యం ఎరుతూ మట్టిగడ్డలు తినే అలవాటు కూడా ఉంటుంది. చేలల్లో గరకలు, మట్టిని కూడా చప్పరిస్తుంటారు. దీంతో మట్టిలో పురుగుల గుడ్లు పొట్టలో కి వెళ్లిపోతుంటాయి. అంతేకాకుండా మలం మీద వాలిన ఈగలు తిరిగి ఆహారపదార్థాల మీద వాలడం వల్ల పురుగుల గుడ్లు ఆహారం మీద ఉండి పోతాయి. తాగునీటి పైపులైన్లలో డ్రైనేజీ నీళ్లు కలవడం వల్ల కూడా ఈ గుడ్లు పొట్టలోకి చేరుతాయి. పెరిగిన గోళ్ళు వాటిలో ఇరుక్కుపోయిన మట్టి వల్లకూడా గుడ్లు పొట్టలోకి వెళ్లి వివిధ రకాల పురుగులు తయారవుతాయి.

**బ్రాహ్మణపల్లి గ్రామంలో..** పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలలో పలు ప్రశ్నలు వేసి టీచరుగా ఆయన ఉత్సాహ పరిచారు. అనంతరం విద్యార్థుల కు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిని చంద్రకళ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి, పిడుగురాళ్ల స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, ఆర్డిఓ మురళీకృష్ణ, స్థానిక తహశీల్దార్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, పిడుగురాళ్ల వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పారెళ్ళ బసవేశ్వరరావు నియామకం



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పారెళ్ళ బసవేశ్వరరావు నియామాకమయ్యారు. గుంటూరుకు చెందిన పారెళ్ళ బసవేశ్వరరావు అనేక సంవత్సరాల నుంచి సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సంఘియులకు ఏ సమస్య వచ్చిన వెంటే స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా బ్రాడిపేటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని అనేక సంవత్సరాలుగా సంఘంలో పనిచేస్తున్న నాకు ఈ పదవిని ఇచిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియచే శారు. సమాజంలో కుమ్మర్ల అభివృద్ధికి ప్రభుత్వాలతో మాట్లాడి తమ హక్కులను కాపాడతానని,అలాగే రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# బీసీలకు రక్షణ చట్టం ఎప్పుడు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** వెనకబడిన తరగతుల( బీసీల) పై రోజురోజుకూ దాడులు పెరిగి పోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలు అనచివేతకు గురవుతున్నార న్నారు. భారత రాజ్యాంగం అందరికీ హామీ సమానత్వాన్ని ఇస్తున్నప్పటికీ,బిసిలు ఇంకా వివక్ష, దౌర్జన్యం, సామాజిక బహిష్కరణకు గురవు తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక చారిత్రకమైన రక్షణ చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం ద్వారా బీసీలపై జరిగే సామాజిక,ఆర్థిక, శారీరక అణచివేతను నిరోధించడంతోపాటు, బాధితులకు న్యాయం, గౌరవం, పునరావాసం కల్పించేందుకు నూతన నిబంధనలు రూపొందించబడ్డాయన్నరు. ఈ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే,రాష్ట్రంలోని బీసీ వర్గాలపై జరిగే వివక్షను సమూలంగా అరికట్టగలదని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, చట్టసభలలో 33%, స్థానిక సంస్థలు – నామినేటెడ్ పోస్టులు – నామినేషన్ వర్క్సలలో 34% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు,ఇంకా బీసీల సంక్షేమం– అభివృద్ధి కోసం నియమించిన అన్ని కమిషన్లు రాష్ట్రంలో బీసీలు 52 శాతంగా ఉన్నారని, వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనకబాటులో గురయ్యారు. అలాగే బీసీ నిరుద్యోగుల కోసం ఎస్సీ,ఎస్టీల వలెనే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లివ్వాలని వారు కోరారు. ఇంకా బీసీ గురుకుల విద్యాలయాలు,స్టడీ సర్కిళ్లు,వసతి గృహాలను సకల సౌకర్యాలతో, బీసీ విద్యార్థులకు నిర్మించాలని, లేనిచో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు,ధర్నాలు చేపడతామని క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి హనుమంతరావు పాల్గొన్నారు.

# రాధా డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు




**వినుకొండ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, వినుకొండ సీఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని రాధా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సమీర్ భాష, సత్యనారాయణలు పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్‌కు బానిసలైతే భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో తెలిపారు. అలాగే ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని, దీనివల్ల విద్యార్థుల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాధా డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రత్తిలో రసం పిలిచే పురుగుల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని పెదకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి డి కృష్ణయ్యకోరారు. మంగళవారం మండలంలోని జలాలుపురం, అబ్బరాజుపాలెం లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఆయన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్తిలో రసం పీల్చు పురుగులు తామర పురుగు ఆశిస్తుందన్నారు. నివారణకు గాను ఫిప్రోనిల్ 2 మి లీ లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలన్నారు.ప్రత్తిలో బోరాన్ లోప నివారణకు గాను బోరాన్ 1–1.5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ప్రతిపంట, ప్రతి ఎకరం విధిగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రుణాలు పొందని రైతులు వాతావరణం ఆధారిత పంటల భీమా పథకం క్రింద ప్రత్తి పంట ఎకరాకు రూ 1900/– చొప్పున మరియు దిగుబడి ఆధారిత పంటల భీమా (పి.ఎం. ఎఫ్. బి. వై) క్రింద కంది ఎకరాకు రూ. 40/–, ఎర్ర మిరప ఎకరాకు రూ. 360/– చొప్పున, వరికి ఎకరాకు రూ. 80/–దగ్గర లోని కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా సచివాలయం (డి ఎ వద్ద)ప్రీమియం చెల్లించాలని తెలిపినారు. గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది నుండి పంట సాగు పత్రము తీసుకొని ప్రీమియం కామన్ సర్వీస్ సెంటర్స్ లో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాస్తవ పంట సాగు చేయు రైతులు అందరిని పంట నమోదు చేయాలని ముఖ్యంగా కౌలు కి సాగు చేయు రైతులు గ్రామ రెవిన్యూ అధికారి సహకారంతో పంట సాగుదారు హక్కు పత్రాలు పొంది పంట నమోదు చేయించు కొనినచో ప్రభుత్వరైతు సంక్షేమ పథకాలు లబ్ది పొందే అవకాశం కలదని తెలిపినారు. ముఖ్యంగా పంటలు కనీస మద్దతు ధరలు పొందుటకు, వడ్డీ లేని రుణాలు, పంట నష్టం పరిహారం, పంటల భీమా తదితర రైతు సంక్షేమ పథకాలు. పంట నమోదు కార్యక్రమం ప్రణాళిక బద్దంగా చేసి సెప్టెంబర్ 15 వ తేదీ లోగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి తెలిపినారు. పశు సంవర్ధక శాఖ గ్రామ సహాయకులు మేత జొన్న విత్తనాలు లభ్యత,రాయితీ వివరాలు పశు పోషణ గురించి తెలిపినారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు ఆర్. జగన్ నాయక్.మరియు గోపి ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసి కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంధాలయ దినోత్సవ వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు అధ్యక్షత వహించి భారతదేశంలో గ్రంథాలయ అభివృద్ధికి పద్మశ్రీ డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ విద్యాభ్యాసం, నిర్వహించిన పదవులు చేసిన సేవలను గురించి విద్యార్థులకు తెలియచేశారు. డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ 1923 లో మద్రాస్ యూనివర్సిటీ లో లైబ్రేరియన్ గా చేరి ఈ అవకాశాన్ని అనుకూలంగా మార్చుకొని గ్రంథాలయ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రపంచ వ్యాప్త ధోరణులను పరిశీలించి 1924 లో క్లాసిఫికేషన్ లను, గ్రంథాలయ కేటలాగ్ లను తయారు చేశారు. డాక్టర్ ఎస్. ఆర్. రంగనాధన్ పుట్టిన రోజైన ఆగష్టు 12 వ తేదీని జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. విద్యార్థులు తమ కళాశాల గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను, జర్నల్స్ (పత్రికలు) డెల్నెట్, కెనింబస్ తదితర వసతులను వినియోగించుకొని వారి మేధస్సును అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తమ కళాశాల లైబ్రరీలో ముఖ్య గ్రంథాలయ పరిపాలకుడు గుండా సుబ్బారావు సహచరులు అంబేద్కర్, కన్నమ్మ, మారుతి రాము, రాధాకృష్ణను కళాశాల యాజమాన్యం వారు శాలువా, పుష్పగుచ్ఛములతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య , డాక్టర్ ఎ. ప్రత్యూష వివిధ విభాగాల అధిపతుల, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**మంగళగిరి,మేజర్ న్యూస్ :** నగరంలోని వీవర్స్ కాలనీ నగర పాలక సంస్థ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి హాజరై విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతో ప్రతి ఆరు నెలలకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఆరోగ్యం బాగుంటేనే భవిష్యత్తులో పిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల నులిపురుగులు నివారణ జరిగి, పిల్లలలో రక్తహీనత తొలగి మేధస్సు బాగుంటుందని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడుతూ పొట్టలో నులిపురుగులు చేరకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు ఆడుకునే సమయంలో గోళ్లు లోపలికి మట్టి చేరి నులిపురుగుల చేరటానికి కారణమవుతాయని, చేతి గోళ్లు శుభ్రంగా కత్తిరించుకొని, ఆహారం తీసుకునే ముందు చేతులను నీటితో శుభ్రపర్చు కోవాలన్నారు. బాత్రూమ్ కు వెళ్లే ముందు, వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలన్నారు. కాయగూరలు, పండ్లు కడిగి తీసుకోవాలన్నారు. బాగా ఉడికించిన మాంసాహారం మాత్రమే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అదికారి ఎన్ బాబు, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ, హైస్కూల్ హెచ్ఎం ఏ వెంకటరావు పాల్గొన్నారు.

# గుంటూరు ఖ్యాతిని దేశం గర్వించేలా హర్ ఘర్ తిరంగ : నగర మేయర్ కోవెలమూడి

**నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటేలా హర్ ఘర్ తిరంగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన నిలిచేలా సమిష్టి కృషితో విజయవంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఈ నెల 14న చేపట్టనున్న హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా ప్రదర్శనపై జిఎంసి, విద్యా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత కమిషనర్ చాంబర్ లో మేయర్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కమిషనర్, జిఎంసి ఎస్ఈ, సిటి ప్లానర్, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ లు 14వ తేదీ చేపట్టే జాతీయ జెండా ప్రదర్శనకు గుర్తించిన రోడ్లు, ట్రాఫిక్ అంశాలపై చర్చించి, నగరంలో మదర్ థెరిస్సా విగ్రహం నుండి ఎల్వీఆర్ క్లబ్, కోరేటేపాడు జంక్షన్, ఐటిసి హోటల్, జెకెసి కాలేజి రోడ్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్–ఫేజ్ 2, చిల్లీస్ ధాబా జంక్షన్, లాడ్జి సెంటర్ ద్వారా తిరిగి మదర్ థెరిస్సా విగ్రహం వరకు రూట్ మ్యాప్ ని సిద్దం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాత్మకంగా గుంటూరు నగరంలో తొలిసారిగా 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన జరగనున్నదని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని, సమిష్టిగా విజయవంతం చేయాలని కోరారు. అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన ద్వారా గుంటూరు నగరం జాతీయ స్థాయిలో ఖ్యాతిని చాటుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఆజాదీ అమృతోత్సవాల్లో భాగంగా ఈ నెల 14న మధ్యాహ్నం 3 గంటలకు 10 కిలోమీటర్ల జాతీయ జెండా ప్రదర్శన చేపడుతున్నామన్నారు. జాతీయ జెండా ప్రదర్శనలో నిర్దేశిత ప్రోటోకాల్ పాటించాలన్నారు. కార్యక్రమ విజయవంతంకు విద్యాశాఖ, జిఎంసి అధికారులు కేటాయించిన విధులను అంకిత భావంతో నిర్వహించాలని, నిర్లక్ష్యంగా ఉండేవారి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే హర్ ఘర్ తిరంగా లో భాగంగా ఈ నెల 13 నుండి 15 వరకు ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి హెచ్. శ్రీనివాస్, బి. శ్రీనివాస రావు, సిటి ప్లానర్ రాంబాబు, ఇంచార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీడ్స్, పర్టిలేజర్స్ డీలర్ల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**మేజర్ న్యూస్ వినుకొండ :** వినుకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో లిసీడ్స్, పర్టిలేజర్స్ డీలర్ల సమావేశంలో లిప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జీవి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో రైతులకు అందించాలని డీలర్లకు సూచించారు. ఈ విషయంలో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా, రైతులకు సరైన సమాచారాన్ని అందిస్తూ, వారికి సహాయపడాలని కోరారు. సమావేశంలో డీలర్లు తమ సమస్యలను, జీవి కి వివరించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు వ్యవసాయ శాఖ అధికారులు, అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# వరి, ప్రత్తి విత్తే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా వరి నారుమడి మరియు లేదా వరి పంట నీట మునిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్తి పంటను ఇంకా విత్తని రైతులకు సూచనలను ఏరువాకా కేంద్రం, సీనియర్ శాస్త్రవేత్త ఎం. వెంకటరాములు మరియు కోఆర్డినేటర్ ఎన్. వెంకట లక్ష్మి ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు. అకాల వర్షాలకు నారుమడిలో లేదాఆరు తడి వరి సాగు పొలాలలో విత్తనం చల్లిన రెండు నుంచి మూడు రోజుల వయసులో మూడు రోజుల కన్నా ఎక్కువ నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా నీటిని బయటకు తీసివేయాలి. విత్తిన 7 నుంచి 30 రోజుల మధ్యలో నారు ఐదు రోజుల కన్నా ఎక్కువగా నీటిలో మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. మునిగిన నారుమడి లో నుంచి ఐదు రోజుల లోపు నీరు పూర్తిగా బయటకు తీసివేసిన తర్వాత 5 సెంట్ల నారు మడికి



ఒక కిలో ఏరియా మరియు ఒక కిలో పొటాష్ వేసుకోవాలి మరియు ఒక గ్రాము కార్బెండిజం లేదా 2 గ్రాముల కార్బెండిజం మాంకోజెబ్‌లను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. వరి పంట పిలకల దశలో మునిగితే నీరు బయటకు పోయిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియ మరియు 20 కిలోల మ్యురేట్ ఆఫ్ పొటాష్ ను అదనంగా వేసుకోవాలి. నైఋతి ఋతుపవనాల వలన జూన్, జులై మాసాలలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కావటం వలన రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ప్రతి విత్త లేదు. సరైన పదునులో అంటే సుమారు 80 మిల్లీ మీటర్ల వర్షం వారం రోజుల వ్యవధిలో కురిసిన తర్వాత విత్తుకుంటే మంచిది. బి.టి. ప్రత్తి రకాల ఎంపికలో గత అనుభవం ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అనుమతి పొందిన రకాలను మాత్రమే విత్తుకోవాలి. ముఖ్యంగా త్వరగా పంటకు వచ్చి పచ్చ దోమను తట్టుకునే రకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నల్ల రేగడి నేలల్లో ఆగస్టు 15 నెలలోగా విత్తటం పూర్తి చేయాలి. తేలిక పాటి నేలల్లో ఇప్పటికే ప్రత్తి విత్తి ఉండాలి. ఒక ప్రాంతంలోని రైతులందరూ ఒకేసారి విత్తుకున్నట్లయితే గులాబీ రంగు పురుగు సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు. విత్తిన పది రోజుల్లో ఖాళీలు ఉన్నచోట మరలా విత్తాలి. విత్తిన మూడు వారాలకు ఒత్తు మొక్కలను పీకి వేయాలి.


# ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పోరు సాగించాలి

- విద్యార్థుల హక్కులను కాలరస్తున్న జీవోలను రద్దు చేయాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు
- సీపీఐ నగర కార్యదర్శి అకిటి అరుణ్ కుమార్



**గుంటూరు మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏ ఐఎస్ ఎఫ్) గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తపేట మల్లయ్య లింగం భవన్ నందు ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రస్తుత సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ పని కొనియాడారు. ఆగస్టు 12,1936 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల నాయకులు ,రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు. దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నసందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ ,ఎస్సీ ,ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు ,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు . యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107, 108 రద్దు చేస్తామని చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రణీత్, ప్రత్తిపాడు అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్, అమర్నాథ్, నగర సహాయ కార్యదర్శి వెంకట్, అజయ్, ఆనంద్ , అమీర్, ప్రసన్న, సుబ్బు, నాని , కుమార్, కార్తీక్, దుర్గ ప్రసాద్, సాయి , తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మాజీ జడ్పిటిసి కుమారుని వివాహ వేడుకలు




**గుంటూరు మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ మాజీ జెడ్పిటిసి వీరభద్రుని రామిరెడ్డి కుమారుడు నరేంద్ర రెడ్డి వివాహం వేడుక వల్లెల గార్డెన్స్ నందు ఉదయం 3. 25గంటలకు జరుగునని మాజీ జడ్పిటిసి వీరభద్రుని రామిరెడ్డి తెలిపారు. ఈ వివాహ వేడుకకు వైఎస్ఆర్సిపి ప్రముఖులు, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయినాయకులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ వివాహ వేడుకకు నియోజకవర్గంలోని అభిమానులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని, మేము ఇచ్చు విందును స్వీకరించి వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించ వలసినదిగా వీరభద్రుని రామిరెడ్డి కోరారు.

## కిసాన్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**మేజర్ న్యూస్ వినుకొండ :** వినకొండ పట్టణం మార్కెట్ యార్డులో ఈ నెల 19న జరగనున్న కిసాన్ మేళాకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పరిశీలించారు. జీవీ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి భారీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కిసాన్ మేళాకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , మంత్రులు గొట్టిపాటి రవికుమార్ , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , జిల్లా వ్యవసాయ అధికారులు తదితరులు హాజరవుతారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి : చీఫ్ విప్ జీవి

**మేజర్ న్యూస్ వినుకొండ:**

సీఎం సహాయనిది పేదల పాలిటి పెన్నిదని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లి 89 మంది లబ్ధిదారులకు, 63లక్షలు 19 వేలు చెక్కులను మంగళవారం తన కార్యాలయంలో చీఫ్ విప్ జీవి గారు పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీనురాయల్,కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## ఈ నెల 15 నుంచి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొలను కొండలోని హరే కృష్ణ గోకుల క్షేత్రం ఆవరణలో ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు హరే కృష్ణ గోకుల క్షేత్రం ఉపాధ్యక్షులు విలాస విగ్రహ దాస తెలిపారు. మంగళవారం ఆత్మకూరు అక్షయపాత్ర ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా ఈనెల 15,16, 17 తేదీల్లో రాత్రి 9:30లకు కృష్ణుడికి మహాభిషేక పూజలు జరుగుతాయని, అందులో భాగంగా 108 పవిత్ర జల కలశాలతో, పండ్ల రసాలు, పంచామృతం, పంచగవ్యాలతో పాటు వివిధ రకాల పుష్పాలతో మహాభిషేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 12 గంటలకు మహా మంగళహారతి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా బృందావనం నుంచి వచ్చిన లడ్డు గోపాలునికి ఉయ్యాల సేవ జరుగుతుందని, ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, ఉట్టి మహొత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులు శ్రీ కృష్ణపరమాత్ముని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ రిలేషన్స్ హెడ్ రఘునందన్ దాస తో పాటు పలువురు అక్షయపాత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి : ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గరైతులచే నిర్వహించే భారీ ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 14 ఉదయం 10 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుంచి గుంటూరు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ వరకు సాగే ఈ ర్యాలీలో రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఈ ర్యాలీ పురవీధుల్లో సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ద

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఎం ఆర్ ఎఫ్ ఎఫ్ వారి సహకారంతో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వైద్యాధికారి నేహ రెడ్డి మాట్లాడుతూ టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేఘనా రెడ్డి ఫ్యూచర్ ఫౌండేషన్ వారి సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మేఘనా రెడ్డి ఫీచర్ ఫౌండేషన్ అధినేత మేఘనా రెడ్డి మాట్లాడుతూ కొల్లిపర మండలాన్ని దత్తత తీసుకొని గత ఆరు నెలలుగా కొల్లిపర మండలంలోని ప్రతి క్షయ వ్యాధిగ్రస్తునకు ప్రతినెల పౌష్టికాహారాన్ని అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కొల్లిపర మండలాన్ని క్షయ వ్యాధి లేని మండలంగా తీర్చిదిద్దేందుకు తమ ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపాటు. కార్యక్రమంలో ఎంపీ హెచ్ఇఓ నాగరాజు, పి హెచ్ఎన్ సుమతి స్టాఫ్ నర్స్ కల్పన, ఫార్మసిస్ట్ ఆమని, పి హెచ్సి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి : మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషను మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళ వారం సందర్శించారు. డీఎస్పీ జనార్ధనరావుతో కలిసి స్టేషన్ కు వెళ్లిన మంత్రి అక్కడ వసతులను పరిశీలించారు. సీఐ రమేశ్ బాబును అడిగి కేసుల వివరాలు తెలుసుకున్నారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నాయంటూ ఆరా తీశారు. మహిళా పోలీసులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు అందరూ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చేవారికి అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు.

## గవర్నర్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ ప్రాజెక్ట్ లాంచ్, ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగ రహిత అమరావతి కార్యక్రమానికి మంగళవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేశారు. ఈ సందర్భంగా పత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

## 75 తాళ్లూరు పరిసర ప్రాంతాల్లో కరెంటు కోత

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో బుధవారం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు కోత ఉన్నట్లు విద్యుత్ ఏఈ రామకృష్ణ తెలిపారు. 75 తాళ్లూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## పాఠశాల భవనం నవీకరణకు సహకారం అందిస్తాం

**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :**

నవీకారణకు పూర్వ విద్యార్థులు సహకారం అందించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం సముదాయము నవీకరణ మరియు పునరుద్ధరణ పనుల కోసం సమగ్రమైన ఫైల్‌ను తయారు చేసి సంబంధిత శాఖ అధికారులకు అందించారు. ఈ సందర్బంగా అప్నా జిల్లా సభ్యులు కమిటీ సభ్యులు శ్రీ తేళ్ల శివ నాగేశ్వరరావు అప్నా వెల్ఫేర్ అసోసియేషన్, పెద్ది సాంబశివరావు, మాకినేని మల్లికార్జునరావు, పెద్ది శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ పెదనందిపాడు ఉన్నత పాఠశాలను పూర్వపు పాత భవన సముదాయమును వారి సొంత ఖర్చులతో నవీకరణ మరియు పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వారు తెలియజేసారు. నవీకరణలో భాగంగా ప్రధాన పాత భవన సముదాయమును పైకప్పు మార్చుట ఫౌండేషన్ లేపి ఫ్లోరింగ్ చేయుట కిటికీలు దర్వాజాలో రిపేర్లు ప్లాస్టింగ్ రిపేర్లు ఎలక్ట్రికల్ రిపేర్లు వాటర్ పైప్లైన్ రిపేర్లు చేసి పూర్వపు పాఠశాల పూర్వపు కళ ఉట్టిపడేలా, విద్యార్థులకు ఉపాధ్యాయులకు సౌకర్యవంతంగా ఉండేలా రూపుదిద్దబోవుచున్నామని తెలియజేశారు.



# 14 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయించాలి





**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆధునిక వ్యవసాయంతో ఆర్థిక ప్రగతి ఉద్యాన పంటల వైపు రైతును ప్రోత్సహించాలి 19న జరిగే కిసాన్ మేళాను జయప్రదం చేయాలి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆధునిక వ్యవసాయంతోనే రైతు ఆర్థిక ప్రగతి సాధ్యమని, ఉద్యాన పంటల సాగు దిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఫెర్టిలైజర్స్ డీలర్లు, సహకార సంఘాల సీఈఓ ల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ఆర్థిక ప్రగతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. వినుకొండ వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతు ఆదాయం వచ్చే పంటల సాగు చేసినప్పుడు నియోజకవర్గం ఆర్థిక ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. మన ప్రాంతంలో 1.30 లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని, దానిలో ఈ ఏడాది 14వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. పండ్ల తోటల సాగుతో ఎకరాకు లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చని, ఉద్యాన సాగు పంటలకు ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్, మరియు రాయితీలు అందిస్తుందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు ఆర్థిక ప్రగతికి బాటలు వేసేందుకు ఈనెల 19వ తేదీన వినుకొండ మార్కెట్ యార్డులో మెగా కిసాన్ మేళ జరుగుతుందని, ఆధునిక వ్యవసాయం – ఆర్థిక ప్రగతి అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని, రైతుల అవగాహన పెంపొందించేందుకు ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి సైంటిస్టులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మెగా కిసాన్ మేళ్ళ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలో రైతులు వేలాదిగా తరలివచ్చి లాభసాటి వ్యవసాయం పై శాస్త్రవేత్తలు చేసే సూచనలు, సలహాలు పాటించి పండ్ల తోటల సాగుపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 19న జరిగే మెగా కిసాన్ మేళ సభా ప్రాంగణ స్థలాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పరిశీలించి ఏర్పాట్లు తడితిగతన పూర్తి చేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ప్రజా ప్రతినిధులు, ఫర్టిలైజర్స్ అసోసియేషన్, నాయకులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎస్పీ సతీష్ కుమార్






**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కోరారు. గుంటూరులోని పోలీస్ కళ్యాణమండపంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఈగల్ సెల్ ఎస్పీ నగేష్ కుమార్ గంజాయి దహన ప్రక్రియకు సంబంధించి వివరాలను మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... గుంటూరు జిల్లా వ్యాప్తంగా 2016 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు 17 పోలీస్ స్టేషన్లలో నమోదైన 113 కేసుల్లో సీజ్ చేసిన 1868 కేజీల గంజాయి(ఆకు), 2.233 లీటర్ల గంజాయి (ద్రవము), 0.023 గ్రాముల MDMA, ఇతర సింథటిక్ మాదక ద్రవ్యాలను చట్టప్రకారం ప్రణాళిక బద్ధంగా నల్లపాడు పోలీస్ పరిధిలోని ఓబులనాయుడు గ్రామ సమీపాన గల జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నందు దహనం చేయడం జరుగుతుంది.

ఈ సంవత్సరం (2025) గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 44 కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ మొత్తం కేసుల్లో కలిపి 143.96 కిలోల పొడి గంజాయి, 1.172 లీటర్ల ద్రవ గంజాయి, 500 గ్రాముల హైడ్రో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలను తక్కువ పరిమాణంలో స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసుల్లో మొత్తం 219 మంది వ్యక్తులు నిందితులుగా ఉండగా వారిలో 173 మందినీ అరెస్టు చేయడం జరిగినది. మొత్తం 219 మంది వ్యక్తుల వయస్సు 14 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండగా వారిలో 107 మంది 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉండటం గమనార్హం. భవిష్యత్తులో వీరి కార్యకలాపాలను అరికట్టడానికి గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడే వారికి తక్షణమే శిక్షలు విధించుటకు %ూ×ు చీణూూ% యాక్ట్ అనే చట్టం ఉన్నది. ఈ చట్టం కింద తరచూ గంజాయి, సంబంధిత నేరాలకు పాల్పడే వారిపై ఒక సంవత్సరం వరకు వారికి జైలులో పెట్టగలుతాము. ఇప్పటివరకు %ూ×ు చీణూూ% చట్టం కింద చర్యలు తీసుకోవడానికి 15 మంది (తరచూ గంజాయి సంబంధిత నేరాలకు పాల్పడే వారిని) గుర్తించడం జరిగింది. వీరిలో 11 మందిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, ఇతర 6 ప్రతిపాదనలు ప్రక్రియలో ఉన్నాయి.

ఈగల్ వారి సమన్వయంతో కొన్ని దాడులు నిర్వహిస్తున్నాయి. పాత నేరస్తులపై నిఘా పెట్టడం జరిగింది. రెండు లేదా అంతకంటే ఎక్కువ కేసుల్లో పాల్గొన్న 82 మందిని గుర్తించి, వీరిలో 10 మందికి జియో టాగింగ్ పెట్టి వారు ఎవరెవరితో కలుస్తున్నారు? ఎక్కడెక్కడి వెళ్తున్నారు.?ఏజెన్సీ ప్రాంతాల్లోకి ఏవైనా వెళ్తున్నారా? అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నాము. మన రాష్ట్రంలో గంజాయి సాగులేదని చెప్పవచ్చు. మన పొరుగు రాష్ట్రమైన ఒడిశాలోని కోరాపూర్, మల్కాన్ గిరి మొదలగు ప్రాంతాల నుండి గంజాయి సరఫరా అవుతుంది గౌరవ డీజీపీ గారి ద్వారా ఆ రాష్ట్రానికి ఈ విషయాన్ని తెలపడం జరిగింది. గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 36 మాదకద్రవ్య దుర్వినియోగ హాట్‌స్పాట్‌లు గుర్తించబడ్డాయి. ఈ ప్రదేశాలలో కఠినమైన నిఘా నిర్వహించబడుతోంది. అదే విధంగా నగర శివారులోని నిరుపయోగంగా, పాడు పడిన స్థితిలో ఉన్న భవనాలను, నిర్మాణాలను కూల్చివేయాలని మున్సిపల్ అధికారులకు తెలపడం జరిగింది. లైటింగ్ లేని ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని సున్నిత ప్రాంతాల్లో %జజుఎ% కెమెరాలు కూడా ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది.


ఈగిల్ క్లబ్‌లు:– జిల్లాలోని వివిధ స్థాయిల విద్యా సంస్థలలో ఇప్పటివరకు మొత్తం 839 (పాఠశాలలు– 768o71 కళాశాలలు) ఈగిల్ క్లబ్‌లు స్థాపించబడ్డాయి. ఈగల్ విభాగం ఎస్పీ నగేష్ బాబు కామెంట్స్:

ఈగల్ విభాగం ఏర్పడిన నాటి నుండి ఎన్ఫోర్స్మెంట్ విభాగాల సహకారంతో ఇప్పటి వం–కూ 68 వేల కిలోల గంజాయి సీజ్ చేయడం జరిగింది. వీటిని ధ్వంసం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈగల్ ఏర్పాటు అయిన తర్వాత గంజాయి నిర్మూలన కోసం ఎన్ఫోర్స్మెంట్ తో పాటు డ్రగ్స్ వద్దు బ్రో, సేఫ్ క్యాంపస్ జోన్, ఆపరేషన్ NRI స్టడ్స్ వంటి ఎన్నో నూతన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఒకప్పుడు అల్లూరి సీతారామరాజు జిల్లాలో దాదాపుగా పదివేల ఎకరాల్లో ఎంజాయ్ సాగు చేస్తుండగా ఇప్పుడు దాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా ఎటువంటి సాగు లేకుండా ప్రభుత్వ సహకారంతో నిర్మూలించడం జరిగింది.

ఆపరేషన్ చైతన్యం అనే నూతన కార్యక్రమంతో హోమంత్రి ప్రోత్సాహంతో ఆయా ప్రాంతాల్లోని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు పండించుకోవడానికి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ(L&O) ATV రవి కుమార్ గారు, సిసిఎస్ డిఎస్పి శివాజీ రాజు, DTC సీఐ రాజశేఖర్ రెడ్డి, ఈగల్ సీఐ విక్టర్, మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు, నల్లపాడు సీఐ వంశీధర్, వట్టి చెరుకూరు సీఐ రామా నాయక్, పెదకాకాని సీఐ నారాయణ స్వామి,ఇతర పోలీస్, రెవెన్యూ, హెల్త్, ఫైర్ సర్వీసెస్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలను కాపాడుతున్న సీఎం సహాయనిధి

- 14 నెలలో 5 కోట్లతో 733 మంది పేద కుటుంబాలను ఆదుకున్న కూటమి ప్రభుత్వం
- రాష్ట్రంలో విద్య వైద్యానికి పెద్దపీట
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు






**వినుకొండ మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో వేలాదిమంది పేద కుటుంబాలను సీఎం సహాయనిధి ఆదుకొని ప్రాణాలు కాపాడుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో మరే ప్రభుత్వం ఇవ్వనంత స్థాయిలో సీఎం చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు కేటాయించి బాదిత పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. అనారోగ్యం బారిన పడి ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుంది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం 5 ఏళ్లలో 450 కోట్లు సీఎంఆర్ఎఫ్ కి ఖర్చు చేస్తే, 14 నెలల కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనారోగ్య బారిన పడిన వేలాదిమంది బడుగు బలహీన వర్గాల పేదలను 500 కోట్ల సహాయంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకోవడం జరిగిందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో 733 మంది బాధితులకు 5 కోట్ల 18 లక్షలు ఇవ్వటం జరిగిందని, మంగళవారం 89 మంది బాదిత కుటుంబాలకు 63 లక్షల 19వేలు సీఎం సహాయ నిధి చెక్కులు అందించినట్లు తెలిపారు. గత వైసిపి పాలనలో రాష్ట్రమంతా అరాచకం, అవినీతి, దోపిడితో సర్వనాశనం చేస్తే, నేడు చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం దిశగా పయనిస్తూ వైద్యం విద్యకు పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ బాబు నాణ్యమైన విద్యను అందిస్తూ, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తూ, టెక్నికల్ నాలెడ్జ్ ని అందిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న సమర్థవంతమైన పాలనతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో 9.34 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని, దీని ద్వారా 10 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కలుగుతుందన్నారు. అనారోగ్య పరిస్థితులు మరింత భారం కాకూడదని ఆలోచనతో సీఎం సహాయ నిధిని అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోజనసేన నాయకులు నాగ శ్రీనురాయల్ ,కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూతపై హర్షం వ్యక్తం చేస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు

– శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి స్వీట్స్ పంపిణీ చేసిన గీత కార్మికులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని గౌడ నాయకులు అన్నారు. కల్లుగీత కార్మికులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న చేయూతపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పేర్లపై నియోజకవర్గ గౌడ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కూటమి ప్రభుత్వానికి గీత కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. 108 కొబ్బరికాయలు కొట్టి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాశ్ నారాయణ, రాష్ట్ర తెలుగునాడు గీతకార్మిక సంఘం అధ్యక్షులు రేఖా సుధాకర్, నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు, మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ గీతకార్మికులు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటు అయ్యేలా పదిశాతం మద్యం దుకాణాలను కేటాయించటం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. కష్టాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిలో గౌడలు /గీత ముందంజలో ఉంటారన్నారు. రాష్ట్రంలో 3,534 కల్లుగీత సహకార సమాఖ్యల్లో 1.06 లక్షల మంది కల్లుగీత కార్మికులు ఉండగా వీరికి ఆర్థికంగా చేయూతనివ్వడం కోసం ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. 2018–19 ఏడాదికి కల్లుగీత కార్మికులకు ఆర్థిక చేయూత కోసం టీడీపీ ప్రభుత్వం రూ. 70 కోట్ల బడ్జెట్ కేటాయించిందన్నారు. 15 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించింది. 50శాతం సబ్సీడీతో రూ. 30 లక్షల వరకు రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేసిందని చెప్పారు. 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికుడికి రూ. 2వేల పింఛన్ అందించినట్లు తెలిపారు. కల్లు పాలసీ 2017–22 ప్రకటించాం. నూతన కల్లు పాలసీపై ప్రభుత్వం జీఓ నెం. 11 జారీ చేసిందన్నారు. నూతన పాలసీలో భాగంగా పన్ను మినహాయింపుతో పాటు కల్లు విక్రయించుకునే సౌలభ్యం కల్పించిందని చెప్పారు. ప్రతి ఐదేళ్లకోసారి కల్లు పాలసీని పునరుద్దరించేలా ఏర్పాటు చేసిందని దీనివల్ల రాష్ట్రంలోని 1.06 లక్షల గీత కార్మికులకు ఏటా రూ. 3.43 కోట్ల లబ్ధి కలుగుతోందని పేర్కొన్నారు. కల్లుగీత పాలసీని జీఓ. నెం. 693 ద్వారా గీత కార్మికులను అణచివేసేలా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. నూతన కల్లుగీత పాలసీ పేరుతో గీత కార్మికులను అణచివేసేలా వైసీపీ పాలన సాగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాలను ప్రోత్సహించి కల్లుగీత కార్మికుల పొట్ట కొట్టేలా పాలసీ రూపొందించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యేమినేని కోటేశ్వరరావు, పలగాని తాతారావు, వాకా మంగారావు, తాతా కోటయ్య, ఉయ్యూరు శ్రీనుబాబు, జూపల్లి వెంకటేశ్వరరావు, కంచర్ల రంగారావు, కంచర్ల వెంకటేశ్వరరావు, జెముడుగాని రతయ్య, శొంఠి కళ్యాణి, కాటూరి పావని, పలగాని గంగాధరరావు, విస్సరపు శేషగిరి, కొమరం బచ్చయ్య, జెముడుగాని భుజంగారావు, సూరగాని కిరణ్, పంది రామ కృష్ణ, యేమినేని రామ మోహన్ రావు, కంచర్ల బద్రి, కంచర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం

– జిల్లా అదనపు ఎస్పీ జేవీ సంతోష్



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:** మాచవరం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ది. 02. 06. 2025 వ తేదీన అనారోగ్య కారణాల వలన మరణించిన హెచ్ సి 3435. కే. రమేష్ బాబు ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకొనుటకై కే. రమేష్ బాబు భార్య అయిన తేజస్వి కి 1,00,000/– ల చెక్కును పోలీస్ అసోసియేషన్ తరుఫున చేయూత చెక్కును అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంతోష్ తో పాటు పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు టీ మాణిక్యాల రావు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాతో పాటు భీమా కలిగి ఉండాలి




**పెదనందిపాడు : మేజర్ న్యూస్ :** ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లిన బ్యాంకు ఖాతాతో పాటు భీమా సదుపాయం కలిగి ఉండాలని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా డెప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్ బి.ప్రభు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం వరగాని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా అఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నపర్రు గ్రామం లో శివాలయం కల్యాణ మండపం లో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డెప్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్ బి ప్రభు మాట్లాడుతూ బ్యాంకు ల ద్వారా కేంద్ర ప్రభుత్వం పీఎంజెడివై, పీఎం జీవన జ్యోతి భీమా యోజన, పీఎం సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్చటమే స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం లో రిజినల్ మేనేజర్ ఎం కిషోర్, ఎల్డి ఎం మహిపాల్, బ్రాంచ్ మేనేజర్ రామ్మోహన్, ఎఫ్ఐ మేనేజర్ గిరిబాబు, ఇతర సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న పాటిబండ్ల హరిప్రసాద్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా పెదపాలెం గ్రామానికి చెందిన పాటిబండ్ల హరిప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు .పి ఎస్ సి ఎస్ డైరెక్టర్లగా పఠాన్ జున్ను ఖాన్, నూతక్కి విజయ రావు కూడా బాధ్యతలను తీసుకున్నారు. బాధ్య తలు చేపట్టిన నాయకులకు మండల నాయకులు పుష్పగుచ్ఛాల ను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాటిబండ్ల. కృష్ణ ప్రసాద్ ,ఎంపిటిసి కొప్పుల మధుబాబు, మాజీ సర్పంచ్ కొరటాల సురేష్ ,నెమలి కంతి దాసు, కార్యాలయ కార్యదర్శి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణే ప్రధాన కర్తవ్యం : డాక్టర్ వెలుగొండ రెడ్డి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఆరోగ్య పరిరక్షణే ప్రధాన కర్తవ్యంగా వైద్య శాఖ చర్యలు చేపట్టిందని డాక్టర్ వెలిగొండ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు వెలిగొండ రెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల వలన వయసుతో పని లేకుండా అందరికీ రక్తహీనత కలుగుతుందని ఆయన తెలిపారు. చిన్నపిల్లల దగ్గర నుండి వయోవృద్ధుల వరకు తప్పనిసరిగా నులిపురుగులు నివారణకు మందులు వినియోగించాలని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూలు, జేబీ స్కూల్, వివేకానంద విద్యా సంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు కూడా నులిపురుగుల నివారణకు మందులను పంపిణీ చేశారు. మండల పరిధిలో 8368 మందికి ఆల్బెండజ్జాల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి తో పాటు, డాక్టర్ మౌనిక, హెచ్ ఎస్ లు శ్రీనివాసరావు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఎన్ ఆర్ రంగనాథ్ 133వ జయంతి వేడుకలు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు జాతీయ గ్రంథాలయ పితామహుడు డా. ఎన్. ఆర్. రంగనాథన్ 133వ జయంతి పురస్కరించుకుని తేది 12–08–2025న జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగిందని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెడ్ షేక్ .కరీమ్ మొహిద్దీన్ మరియు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ 2001సంవత్సరంలో లైబ్రరీ క్లయింట్–సర్వర్ తో ప్రస్తుతం క్యాంపస్ వైడ్ నెట్ వర్క్ అభివృద్ధి చేయబడుతుంది అరుదైన సున్నితమైన పుస్తకాలను,ఇతర పత్రాల డిజిటల్ ఆర్కైవింగ్ పురోగతిలో ఉంది. 1900కు ముందు ప్రచురితమైన ఆంగ్ల పుస్తకాలు డాక్యుమెంట్లు 1920కు ముందు భారతీయ ప్రచురణలు డిజిటలైజేషన్ కు సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం ఎంపిక చేసిన 9140 పుస్తకాలలో 3,20,000 పేజీలకు పైగా డిజిటల్ ఆర్కైవ్ చేయబడ్డాయి అని పేర్కుంటూ విద్యార్థులందరికి జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం శుభాకాంక్షలను తెలియజేశారు కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం కళాశాల గ్రంథపాలకులు పి సునీల్ ప్రసాద్ విభాగాధిపతులు ఆధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .



# పులివెందులలో 30 ఏళ్ల తరువాత రెపరెపలాడుతున్న ప్రజాస్వామ్యం

## రాష్ట్ర టెక్నాలజీస్ సర్వీస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్:** గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒక్కసారి మాత్రమే ఎన్నికలు జరిగాయని ప్రజలు ప్రజాస్వామ్య యుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నికలు జరిగాయి. మంగళవారం జరిగిన ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. 30 ఏళ్ల తరువాత బ్యాలెట్ పేపరు చూసే అదృష్టం అక్కడి ప్రజలకు కలిగింది. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పులివెందులలో 74.57 శాతం, ఒంటిమిట్టలో 70 శాతం పైగా పోలింగ్ జరగడం విశేషం. లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పించారు. చాలా ఏళ్ల తరువాత పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాస్వామ్యాయుతంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రజల్లో తిరగుబాటు ఉంది కాబట్టే వైసీపీ 151 నుంచి 11కి పడిపోయింది. ఈ ఎన్నికల్లో సైతం వైసీపీ ప్రజా స్వామ్యానికి గౌరవం ఇస్తున్నాం కాబట్టే వైసీపీ నేతలు ఎలక్షన్ కమిషన్ ముందు స్వేచ్ఛగా నిరసన తెలపగలిగారు." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. 30 ఏళ్లుగా పులివెందులలో ఏ ఎన్నిక వచ్చినా వేరే వాళ్ళు నామినేషన్స్ వేయకుండా బెదిరించి ఏకగ్రీవం చేసుకునేవాళ్ళు. అలాంటిది ఈసారి ఏకంగా 11 మంది నామినేషన్స్ వేయడంతో అక్కడ ఎన్నికలొచ్చాయి. కూటమి ప్రభుత్వం కారణంగా నేడు ప్రజలు ఇలా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీన్ని తట్టుకోలేని వైసీపీ నేతల తమ రౌడీలతో అల్లర్లకు తెగబడటమే కాకుండా పులివెందులలో ఏదో జరిగిపోతుందనే విషప్రచారానికి దిగారు. ఒంటిమిట్ట మండలం జెడ్ పి టి సి. పోలింగ్ బూత్ నెంబర్ 4లో వైసీపీ గూండాలు అక్రమంగా బూత్‌లోకి చొరబడి, అక్కడ విధులు నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి నల్ల వెంకట సుబ్బయ్యపై దారుణంగా దాడి చేశారు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఎన్నికల ప్రక్రియను భంగపరచడానికి, భయాందోళనలు సృష్టించడానికి వైసీపీ నేతలు ప్రణాళికాబద్ధంగా ఈ దాడికి పాల్పడ్డారు. జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదు.

తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలి. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారు తాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్థవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూడటం దారుణం. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదు. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని మన్నవ అన్నారు.

# బీసీలకు బ్యాక్ బోన్ కూటమి ప్రభుత్వం

### సీఎం చంద్రబాబుతోనే నాయీబ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం బ్యాక్ బోన్ గా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి స్థానిక పాత గుంటూరులోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ కుటుంబాల వారు సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని ఇచ్చిన హామీని చెప్పినట్టు అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణుల జీవితాలు ఎలాంటి ఎదుగూబొదుగూ లేకుండా ఉన్నాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట అనేక నిబంధనలు పెట్టి మోసం చేసిందని విమర్శించారు. సెలూన్ దుకాణాలకు ఉచిత విద్యుత్ ద్వారా నాయీబ్రాహ్మణులకు ఆర్థిక భారం తగ్గనుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో క్షుర కర్మలు చేసే నాయీబ్రాహ్మణులకు వేతనం రూ. 25 వేలకు పెంచడం గొప్ప విషయమన్నారు. నాయీబ్రాహ్మణుల క్షురశాలలను ఆధునీకరించేందుకు ఆర్థిక సహాయం అందించడానికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయీబ్రాహ్మణులకు రావాల్సిన బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా నాయీబ్రాహ్మణులకు రుణాలు, ఉపాధి శిక్షణ ఇతర సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు సంసిద్ధంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేటర్స్ యల్లావుల అశోక్, మీరావాలి, గుంటూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి కందుకూరి వెంకట్, మున్నంగి శివశేషయ్య, మద్దిరాల గంగాధర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ జాగర్లమూడి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, మల్లాది నాగరాజు, తుళ్ళూరు కిరణ్, అద్దంకి రవి, ఈదర్ల త్రినాథ్, రోజ్ కుమార్, సాంబశివరావు, కృష్ణ, సురేష్, ఇర్రి సాయి,కూరాకుల ప్రభాకర్, కొలగాని సుబ్బారావు, ఐలా శ్రీనివాసరావు, అల్లం బాజీ,బట్ట రాజా, పెనుగొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సమర్థవంతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

### మంచాల గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మంగళవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి జ్యోతిబసు మండలంలోని మంచాల గ్రామములో సందర్శించి పర్యటించారు . సీఈఓ పర్యటన వివరాలను ఎంపీడీవో ఎ ఉమాదేవి తెలిపారు. గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో రక్షిత మంచి నీటి పరీక్ష చేయించి రేషిడ్యూవల్ క్లోరినేషన్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు . అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటి నుండి చెత్తను ప్రజల నుండి వేరు చేసి సేకరించి విధానంలో హరిత రాయబారి పంచాయతీ కార్యదర్శిని విచారించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు . గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థతను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఐ వి ఆర్ కాల్స్ ద్వారా డైరెక్ట్ గా ప్రజల నుండి సమాచారం తీసుకుంటుంది . ప్రభుత్వము ప్రజలు పరస్పర సంభాషణ వాయిస్ ప్రతిస్పందన లో గ్రామ ప్రజల నుండి పారిశుద్ధ్యం పై ఈ నెలలో అనుకూల స్పందన లేకపోవడంతో ఈరోజు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి గ్రామంలో పర్యటించడం జరిగిందని చెప్పారు. గత మూడు నెలలలో ప్రజల నుండి వచ్చిన ప్రతిస్పందన ఆగస్టు నెలలో లేకపోవడంతో డిప్యూటీ ఎంపిడిఓ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఈఓ పర్యటన అనంతరం ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బందిని సమావేశపరచి ఇకపై సచివాలయ సిబ్బంది అందరూ కలసి శానిటేషన్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని ఆదేశించామని తెలిపారు . వర్షపు నీటి నిల్వలు లేకుండా మరియు దోమల వ్యాప్తి జరగకుండా మరింత జాగ్రత్త వహించాలని , మండల అధికారుల ప్రత్యేక నిఘా ఉంటుందని సూచించామని అన్నారు . కార్యక్రమంలో ఎంపీడీవో ఎ ఉమాదేవి , డిప్యూటీ ఎంపీడీవో ఎం రవిశంకర్ , ఏఈఆర్డబ్ల్యూఎస్ పి. శ్రీనివాసరావు , ఎం సి ఓ ఎస్ బి ఎం జి ప్రసాద్ , పంచాయితీ కార్యదర్శి వెంకట సుబ్రహ్మణ్యం , ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈదా దివ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 13న బంగాళాఖాతంలో వాయుగుండం.. భారీ వర్షాలు పడే అవకాశం

**గుంటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఆరు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బుధవారం (ఆగస్టు 13) నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానికి అనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది బలపడి తీవ్ర అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇదిలాఉంటే, దక్షిణకోస్తాంధ్ర మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద,శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించింది. బుధవారం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రభావంతో బుధ,గురువారల్లో దక్షిణ కోస్తాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక, ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం రోజున రాయలసీమలోని పలుచోట్ల, కోస్తాలోని కొన్ని చోట్ల వర్షాలు కురిశాయి. అయితే నేటి నుంచి కోస్తాంధ్రలో వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. పశ్చిమ వాయువ్య గాలుల ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అల్పపీడనం ప్రభావంతో ఆగస్టు 12న కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |